





తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








సంపుటి :04 సంచిక : 356 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ గురువారం జులై 24 2025


# రానా దగ్గుబాటికి మరోసారి నోటీసులు జారీ చేసిన ఈడీ

**-షూటింగ్ కారణంగా విచారణకు హాజరు కాలేనన్న రానా**

**-ఆగస్టు 11న కచ్చితంగా హాజరు కావాలంటూ ఈడీ మరో నోటీసు**

**-బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన కేసులో నలుగురు సినీ ప్రముఖులకు నోటీసులు**

బెట్టింగ్ యాప్‌ల కేసులో సినీ నటుడు రానా దగ్గుబాటికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరోసారి నోటీసులు జారీ చేసింది. విచారణకు హాజరయ్యేందుకు గడువు కావాలని రానా ఈడీని కోరారు. ఈ నేపథ్యంలో ఈడీ ఆయన విజ్ఞప్తిని మన్నించి, మరో తేదీని ఖరారు చేసింది. ఆగస్టు 11న తప్పకుండా విచారణకు హాజరు కావాలని తాజా నోటీసుల్లో పేర్కొంది.బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు నిర్వాహకులు ఇచ్చిన పారితోషికానికి సంబంధించి మనీలాండరింగ్ జరిగిందనే అనుమానంతో ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఈ క్రమంలో రానాతో పాటు సినీ నటులు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి తదితరులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఇంతకుముందు ఇచ్చిన నోటీసులు ప్రకారం రానా నేడు (జులై 23) విచారణకు




హాజరు కావాల్సి ఉంది. అయితే, ఆయన ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలు, సినిమా షూటింగ్‌ల కారణంగా విచారణకు హాజరు కాలేనని, కొంత గడువు కావాలని రానా కోరారు. ఆయన విజ్ఞప్తికి ఈడీ అంగీకరించింది. మంచు లక్ష్మి కూడా విచారణకు హాజరు కావడానికి సమయం కోరారు.

భారత్ కీలక నిర్ణయం...

# చైనా పౌరులకు మళ్లీ పర్యాటక వీసాలు జారీ



గాల్వన్ వద్ద 2020లో జరిగిన సరిహద్దు ఘర్షణల తర్వాత చైనా పౌరులకు పర్యాటక వీసాలను భారత్ నిలిపివేయడం తెలిసిందే. అయితే, గత కొంతకాలంగా చైనా వైఖరిలో మార్పు వచ్చింది. భారత్-చైనా మధ్య పలు చర్చలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలో, కీలక పరిణామం చోటుచేసుకుంది. చైనా పర్యాటకులకు తిరిగి వీసాలు మంజూరు చేయాలని భారత్ నిర్ణయించింది. ఈ నిర్ణయం జూలై 24 నుంచి అమలులోకి వస్తుందని చైనాలోని భారత రాయబార కార్యాలయం ప్రకటించింది. సరిహద్దు వివాదాలు, వాణిజ్య ఉద్రిక్తతల కారణంగా దెబ్బతిన్న సంబంధాలను మెరుగుపరచడం దీని లక్ష్యం.
గాల్వాన్ ఘర్షణల తర్వాత భారత్ చైనా పెట్టుబడులు, యాప్‌లపై ఆంక్షలు విధించిన నేపథ్యంలో ఏర్పడిన దౌత్యపరమైన స్తంభన తర్వాత ఈ నిర్ణయం వెలువడింది. 2022లో భారతీయ విద్యార్థులకు, వ్యాపార యాత్రికులకు చైనా వీసాలను తిరిగి ప్రారంభించినప్పటికీ, భారత్ మాత్రం చైనా పౌరులకు పర్యాటక వీసాల జారీని ఇప్పటివరకు నిలిపి ఉంచింది.తాజాగా, భారత్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని చైనా స్వాగతించింది. చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మాట్లాడుతూ, నిరంతర చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రధాని మోదీ, అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య జరిగిన ఉన్నత స్థాయి సమావేశాలతో దౌత్యపరమైన వాతావరణం మెరుగుపడుతున్న సంకేతాలు ఉన్నప్పటికీ... 3,800 కిలోమీటర్ల వివాదాస్పద సరిహద్దు సమస్య ఇంకా పరిష్కారం కాలేదు. ఇరుదేశాల సంబంధాలు పూర్తిస్థాయిలో సాధారణ స్థితికి రావాలంటే.... సైనిక ప్రతిష్టంభనను పరిష్కరించడం, వాణిజ్య ఆంక్షలను ఎత్తివేయడం అవసరమని భారత విదేశాంగ మంత్రి నొక్కి చెప్పారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికలకు కసరత్తు మొదలుపెట్టిన ఎన్నికల సంఘం

**-ధన్‌కడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి కోసం త్వరలో ఎన్నికలు**

**-రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించడంలో ఈసీ బిజీ**

**-రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఈసీ ఎన్నికల నిర్వాహణ**

**-ఆ మేరకు ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఈసీ కసరత్తు**

4






# మా దేశంలో పర్యటించండి...

4

**-నారా లోకేశ్ ను ఆహ్వానించిన యూఏఈ ఆర్థికమంత్రి అబ్దుల్లా బిన్**

**-విజయవాడలో ఇన్వెస్టోపియా గ్లోబల్ సదస్సు**

**-హాజరైన ఏపీ మంత్రి నారా లోకేశ్, యూఏఈ ఆర్థికమంత్రి అబ్దుల్లా బిన్**

**-యూఏఈ సహకారంతో డిజిటల్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకుంటామన్న లోకేశ్**

డేటా విప్లవం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందువరుసలో నిలుస్తుందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విజయవాడలోని నోవాటెల్ హెూటల్‌లో ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో జరిగిన ఇన్వెస్టోపియా గ్లోబల్ %-% ఆంధ్రప్రదేశ్ సదస్సులో ఆయన పాల్గొని, ఏఐ మరియు డేటా సెంటర్లపై జరిగిన చర్చలో మాట్లాడారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, ఏఐ సాంకేతికత అభివృద్ధిలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఈ)ని ఆదర్శంగా తీసుకుంటున్నామని, ప్రపంచంలోనే తొలిసారి ఏఐ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిన దేశం యుఏఈ అని లోకేశ్ గుర్తు చేశారు. యుఏఈ సహకారంతో డిజిటల్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

# పర్యావరణ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి

**నరికిన చెట్ల స్థానంలో మొక్కలు పెంచాలన్న కోర్టు**

**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అధికారులను జైలుకు పంపిస్తామని హెచ్చరిక**



కంచగచ్చిబౌలిలో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు ఈరోజు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసింది. నరికిన చెట్ల స్థానంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పునరుద్ధరించాలని అధికారులకు సూచించింది. లేదంటే అధికారులను జైలుకు పంపిస్తామని మరోమారు హెచ్చరించింది. ఈ మేరకు హెచ్ సీయూ సమీపంలోని కంచగచ్చిబౌలి భూముల వివాదంపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది.ఈ భూమిలో పర్యావరణ పునరుద్ధరణకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మంగళవారం దాఖలు చేసిన అఫిడవిట్ ను ధర్మాసనం పరిశీలించింది. గత విచారణలో ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టినట్లు తెలిపింది. కంచగచ్చిబౌలి భూముల్లో పనులు నిలిపివేసి పర్యావరణ పునరుద్ధరణకు కృషి చేస్తున్నట్లు అఫిడవిట్ లో పేర్కొంది. ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్ ను పరిశీలించడానికి సమయం కావాలని అమికస్ క్యూరీ కోరడంతో సుప్రీం ధర్మాసనం విచారణను ఆగస్టు 13కు వాయిదా వేసింది.కంచగచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిలో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు సుమోటో విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. గత విచారణలో సీజేఐ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్ల నరికివేతను వెంటనే నిలిపివేసి, నరికిన చెట్ల స్థానంలో మొక్కల పెంపకం చేపట్టాలని ఆదేశించింది. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా ఉన్నతాధికారులంతా జైలుకు వెళ్లాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించింది.కంచగచ్చిబౌలి అటవీ ప్రాంతంలోనే ప్రత్యేకంగా జైలు నిర్మించి అధికారులను అందులోనే ఖైదు చేయాలని పోలీస్ శాఖను ఆదేశిస్తామని వ్యాఖ్యానించింది. పర్యావరణ పునరుద్ధరణకు చర్యలు చేపట్టి, పర్యావరణానికి జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు తీసుకున్న చర్యలను కోర్టుకు తెలియజేయాలంటూ విచారణను వాయిదా వేసింది. తాజాగా ఈరోజు కంచగచ్చిబౌలి భూముల కేసును విచారించింది.


# కేంద్రం త్వరగా బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదిస్తే ఎన్నికలు నిర్వహిస్తాం:

**-అసెంబ్లీ ఆమోదించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించినట్లు వెల్లడి**

**-సెప్టెంబర్ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయన్న సీఎం**

ఽంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లును త్వరగా ఆమోదిస్తే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును రూపొందించినట్లు చెప్పారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించామని తెలిపారు.ఈ బిల్లు ఆమోదం కోసం కేంద్రంలోని విపక్ష కూటమి నేతలను కూడా కలిసి మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. రిజర్వేషన్ల బిల్లు అంశంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

4



# ఎన్.కొలివేరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం...





అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలంలో ఎన్. కొలిమేరు గ్రామంలో తునిమండల వ్యవసాయ అధికారి పొలం పిలుస్తుంది కార్యక్రమమును బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన హాజరైన రైతులకు , కౌలు రైతు కార్డులు, చిరుధాన్యాలు పంట లుపై అవగాహన కల్పించి, రైతులను ప్రోత్సహించి, వరి గట్ల పైన మరియు ప్రతి పంట లోను సరుగుడు పంట లోను అంతర పంటగా మినుములు, కందులు, పంటలు వేసే రైతులను గుర్తించి విత్తనాల పంపిణీ చేయడం జరిగింది, మరియు ఉద్యానవన మరియు వ్యవసాయ పంటల్లో కౌలుకు చేస్తున్న రైతులందరూ కవులు కార్డులు దరఖాస్తు చేసుకోవాలని, కౌలు కార్డును వల్ల కలిగే లాభాలను వ్యవసాయ రైతులకు తెలియజేశారు, పంట వేసిన ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని తెలియజేసి ఉన్నారు,గ్రామసభ అనంతరం వరి నారుమడులను వ్యవసాయ అధికారి మరి నారుమడి ని పరిశీలించి, నారుమడి యాజమాన్య పద్ధతులు పై రైతులకు అవగాహన కల్పించి, ముఖ్యంగా, నారు మడిలో సూక్ష్మధాతు లాభ నివారణకు జింక్ సల్ఫేట్ ను పిసికారి చేయించి, కాంప్లెక్స్ ఎరువులు కాకుండా సూటి ఎరువులు అనగా యూరియా రెండు కేజీలు పొటాషియం కేజీ కలిపి, రెండు దఫాలుగా ఒక ప్యాకెట్ విత్తనములకు వేసుకోవాలని వ్యవసాయ అధికారి రైతులకు తెలియజేసియున్నారు, ఈ కార్యక్రమమునకు చింతమనేడి వీరబాబు, అశోక్గారు రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారి కె.వి శివకుమారి, గ్రామ ఉద్యానవన అధికారి ప్రియా దీప్తి పాల్గొన్నారు.

# వరిలో ఉత్తమ దిగుబడుల సాధనకు వేసవిలో నారుమడుల సేద్యం చాలా అవసరం

## -వ్యవసాయ అధికారిణి తోట సౌజన్య ( గట్టెం పాపలక్ష్మి )



అక్షర విజేత,ఎస్.రాయవరం, నక్కపల్లి :
వరి నారు పోయాలనుకున్న భుములను వేసవిలో ముందుగా దుక్కు దున్ని సిద్ధం చేసి ఉంచుకున్నట్లయితే వరి నారు పోషణ,పరిరక్షణ మరింత సులభతరమవుతుందని ఎస్.రాయవరం మండలం వ్యవసాయ అధికారిణి తోట సౌజన్య తెలిపారు. బుధవారం ఆమె మా ప్రత్యేక ప్రతినిధితో మాట్లాడుతూ వరి నారుమడుల సేద్యం,వరి నారు పెంపకం,సస్యరక్షణ సహా క్రిమిసంహారక మందుల పిచకారీ,సేంద్రీయ ఎరువుల వినియోగం,అధిక దిగుబడుల సాధన తదితర కీలకాంశాలపై ఆమె తగు సూచనలు సలహాలను అందజేశారు.వరి నారు వేయడానికి ముందు నారు మడిలో ముందుగా హెక్టారుకు 5 నుంచి 10 టన్నుల వరకు పశువుల ఎరువు వేయాలన్నారు. నారుమడుల తయానికి సంబంధించి పొలంలో 10వ భాగాన్ని ఎ0పిక చేసుకోవాలన్నారు.
ఎంపిక చేసుకున్న పొలానికి 5 నుంచి 10 సె0.మీ నీళ్లు పెట్టి బాగా కలియదున్నాలన్నారు.ఆ తరువాత మట్టి గడ్డలను మెత్తగా అయ్యేందుకు వీలుగా బాగా దమ్ము చేయాలని సూచించారు.దమ్ము చేసిన తరువాత పొలం నుండి కలుపు మొక్కలు లేకుండా జాగ్రత్త పడాలన్నారు. వరి విత్తనాలు నాటే పద్ధతిలో అయితే నారుమడికి 20 నుంచి 25 కిలోలు, మెట్ట భూముల్లో వెదజల్లడానికి 24 నుంచి 30 కిలోలు,గోదావరి జిల్లాల్లో అయితే 16 నుంచి 20 కిలోలు వెద జల్లుకోవచ్చన్నారు.వర్షాధారం భూముల్లో గొర్రుతో విత్తడానికి 30 నుంచి 36 కిలోలు,శ్రీ వరి సాగు పద్ధతిలో 2 కిలోల వరి విత్తనాలు సరిపోతాయని సూచించారు.విత్తన శుద్ధికి సంబంధించి
కిలో విత్తనానికి 2.5 గ్రాముల కార్బండజిమ్ కలిపి 24 గ0టల తరువాత నారుమడిలో చల్లుకోవాలని సూచించారు.దంప నారుమళ్ళకైతే లీటరు నీటికి 1 గ్రాము కార్బండజిమ్ కలిపి ఆ ద్రావణంలో విత్తనాలను 24 గంటల పాటు నానబెట్టీన తర్వాత మరో 24 గంటలు మండెకట్టీ మొలకలను దంప నారుమడిలో చల్లుకోవాలన్నారు.
కిలో విత్తనాలు నానబెట్టడానికి ఒక లిటరు మందు నీరు సరిపోతుందన్నారు. పది లిటర్ల నీటికి 1.5 కిలోల ఉప్పు కలపగా వచ్చిన ద్రావంలో ఎంపిక చేసుకున్న విత్తనాన్ని పోసి పైకి తేలిన తర్వాత విత్తనాలను తీసివేయాలన్నారు. ఉప్పు నీటిలో మునిగిన గట్టి విత్తనాలను నారు పోయడానికి వాడుకోవాలన్నారు.
మడిలో చల్లే ముందు 24 గంటల పాటు మంచి నీటిలో విత్తనాలను నానబెట్టాలని సూచించారు. విత్తనాల ద్వారా సంక్రమించే తెగుళ్ళ నివారణ కోసం కిలో విత్తనానికి 3 గ్రాముల థైరమ్ లేదా కాప్టాన్ మందును కలిపి విత్తన శుద్ధి చేయాలన్నారు.
నారుమడిలో చల్లేముం దు మొలకెత్తిన విత్తనాన్ని 0.2 శాత0 క్లోరిప్రేరిఫాస్ ద్రావణంలో నానబెట్టీ చల్లుకోవాలన్నారు.దీని వల్ల నారుమడిలో ఆకు తినే పురుగులు, ఉల్లికోడు,మొవ్వ పురుగు ఆశించకు0డా ఉంటాయని వ్యవసాయ అధికారిణి సౌజన్య తెలిపారు.
కొసలు త్రుంచడం,
తల్లి పురుగులు గ్రుడ్డులను కోసల మీద పెడుతుంది కావున నారు నాటేటప్పుడు కొసలు విరిచి నాటాలన్నారు.దీనితో గ్రుడును నిర్మూలించవచ్చున్నారు దమ్ము చేసిన నేలను 10 మీటర్ల పోడవు 1 మీటర్ వెడల్పుతో నారుమడిని చేసుకోవాలన్నారు. నారు మడిలోని నీరు పోషకాలు బయటకు పోకుండా ఉండేలా గట్లు వేసుకోవాలన్నారు. గట్టులను సమంగాను గట్టిగా ఉండేందుకు వీలుగా తయారు చేసుకోవాలన్నారు. మడిలో చెతాచెదారం లేకుండా జాగ్రత్తపడాలని, నారుమడి బురద సహా పదునుగా ఉండాలన్నారు. నారుమడులు ఎత్తుగా ఉండేలా జాగ్రత్తపడాలన్నారు. రెండు మడుల మధ్యలో 20సెంటీ మీటర్ల వెడల్పులో కాలువ తియాలని,కాలువలోని మట్టిని తీసి మడిలో వేసి నారుమడిని ఎత్తుగా చేసుకోవాలన్నారు. నారుమడి మొత్తం చదునుగా ఉండాలనారు.
సస్యరక్షణ విషయమై కూడా పలు సూచనలు చేశారు.విత్తిన 10 రోజులకు సెంటు నారుమడికి 160 గ్రాముల చొప్పున
కార్బో ఫ్యూరాన్ 3జి గుళికలను వేయాలని లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మిల్లీ లీటర్లు లేక క్లోరిఫైరిఫాన్ 2 మిల్లీ లీటర్లు ఒక లీటరు నీటిలో కలిపి విత్తిన 10 రోజులకు లేదా 17 రోజులకు ఒకసారి పిచికారి చేయాలన్నారు.లేదా నారు తీయటానికి 7 రోజుల ముందు ఒక సెంటు నారు మడికి 160 గ్రాముల కార్బోఫ్యూరాన్ గుళికలు తక్కువ నీటిలో వేయాలన్నారు. జింకు లోప నివారణకు ఒక లిటరు నీటికి 2 గ్రాముల జింకు సల్ఫేటు ద్రావణాన్ని పిచికారి చేయాలన్నారు.చలి ఎక్కువగా ఉండే దాళ్వా వరి సాగులో జింకు లోప లక్షణాలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయని ఏఒ సౌజన్య తెలిపారు.ఎరువుల విషయమై
5 సెంట్ల నారుమడికి 2 కిలోల నత్రజని విత్తనం చల్లేముందు ఒక కిలో,విత్తిన 12 నుంచి 14 రోజులకు మరో కిలో తో పాటు 1 కిలో భాస్వరం 1 కిలో పొటాష్ నిచ్చే ఎరువులను దుక్కిలో వేయాలన్నారు.చలి ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో భాస్వరం రెట్టింపు వేయాలన్నారు.
ఆరోగ్యవంతమైన నారు పెంచటానికి ఏవో సౌజన్య పలు సూచనలు చేశారు.
నారుమడి 10 నుంచి 12 రోజుల ముందే దమ్ము చేసి చదును చేయాలన్నారు.నీరు పెట్టటానికి ఆతర్వాత తీయటానికి వీలుగా కాలువలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.
5 సెంట్ల నారుమడికి 2 కిలోల నత్రజని ఇందులో 1 కిలో విత్తనం చల్లేముందు,మరో కిలో విత్రిన 12 నుంచి 14 రోజులుకు, 1 కిలో భస్వరం సహా 1 కిలో పొటాష్ నిచ్చే ఎరువులను దుక్కిలో వేయాలన్నారు.చలి ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో భాస్వరం రెట్టింపు వేయాలన్నారు.మొలక కట్టిన విత్తనాన్ని సెంటుకు 5 కిలోల చొప్పున చల్లుకోవాలన్నారు.నారు పూరిగా పురివిచ్చుకునే వరకు ఆరు తడులు ఇచ్చి తర్వాత పలుచగా నీరు నిలకట్టాలన్నారు.జింకు లోపాన్ని గమనించిన మీదట లీటరు నీటికి 2 గ్రాముల జింకు ద్రావణాన్ని పిచికారి చేయాలన్నారు.చలి ఎక్కువగా ఉండే దాళ్వా వరి సాగులో జింకు లోప లక్షణాలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయి కనుక
విత్తిన 10 రోజులకు కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు సెంటు నారుమడికి 160 గ్రాముల చొప్పున లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ లేక క్రోరిఫైరిఫాస్ 2 మిల్లీ లీటరు ఒక లీటరు నీటికీ కలిపి విత్తిన 10 రోజులకు లేదా 17 రోజులకు పిచికారి చేయాలన్నారు. నారు తియటానికి 7 రోజుల ముందు సెంటు నారుమడికి 160 గ్రాముల కార్బోఫ్యూరాన్ గులికలను తక్కువ నీటిలో వేయాలన్నారు.
తల్లి పురుగులు గ్రుడ్లను కొసల మీద పెడుతుంది కనుక నారు నాటేటప్పుడు కొసలు విరిచి నాటాలని సూచించారు.దీనితో గ్రుడ్లను నిర్మూలించవచ్చని తెలిపారు.నారుమళ్ళ సేద్యం,వరి నారు సంరక్షణ విషయమై రైతులు శాస్త్రీయ పద్ధతులను అవలంబించినట్లయితే వరి నారు ఏపుగా పెరిగి అధిక దిగుబడులకు వీలు కలుగుతుందని వ్యవసాయ అధికారిని తోట సౌజన్య తెలిపారు.

# కే.ఈ. చెన్నాయపాలెం గ్రామంలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం.....

## కోటనందూరు ఎస్సై రామకృష్ణ

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలంకాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాలు మేరకు, పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు తుని రూరల్ సీఐ చెన్నకేశవరావు పర్యవేక్షణలో, కోటనందూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ టి. రామకృష్ణ ఆధ్వర్యంలో కే.ఈ. చెన్నాయపాలెం గ్రామంలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించబడింది.
ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నిబంధనలు, డ్రైవింగ్ సమయంలో అనుసరించవలసిన నియమాలు, హెల్మెట్ మరియు లైసెన్స్ అవసరం, అక్రమ రహదారి పార్కింగ్ వల్ల కలిగే ఇబ్బందులు, మరియు ప్రయాణికుల భద్రతపై అవగాహన కల్పించారు. డ్రైవర్లలో సామాజిక బాధ్యతను పెంచడమే లక్ష్యంగా పోలీసులు సందేశం అందించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొని పోలీస్ అధికారిని పూలతో సన్మానించారు.
ఈ సందర్భంగా ఎస్సై టి. రామకృష్ణ మాట్లాడుతూ, ప్రయాణికుల భద్రతలో ఆటో డ్రైవర్ల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు గౌరవించి ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. అలాగే భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలియజేశారు.



# అశోక్ గజపతి రాజుకు శుభాకాంక్షలు తెలిపిన మూల వెంకటరావు



అక్షర విజేత. విశాఖ బ్యూరో:: గోవా గవర్నర్ గా నియమితులైన కేంద్ర మాజీ మంత్రి సీనియర్ రాజకీయవేత్త పూసపాటి అశోక్ గజపతి రాజుకు భారతీయ జనతా పార్టీ బీసీ నేత, వికసితభారత్ 2047 విశాఖ జిల్లా కోకన్వీనర్ మూల వెంకట్రావు శుభాకాంక్షలు తెలియజేశారు,బుధవారం ఉదయం విజయనగరం అశోక్ బంగ్లాలో అశోక్ గజపతిరాజును కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి అభినందనలు తెలియజేశారు,ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ రాజకీయాల్లో అవినీతి మరకలేని, నిజాయితీపరుడైన అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి రావడం ముదావహం అని పేర్కొన్నారు, కేంద్ర మంత్రిగా, రాష్ట్ర మంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్యేగా ఎన్నో పదవులు అధిరోహించిన అశోక్ గజపతి ఆ పదవులకే వన్నె తెచ్చారని కొనియాడారు,నిజాయితీకి నిలువుటద్దం, అభివృద్ధి కాముకుడు, నిరంతర శ్రామికుడు అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్ గా ఆ పదవిలో రాణించి మంచి పేరు ప్రఖ్యాతులు సాధించాలని మూల వెంకట్రావు ఆకాంక్షించారు.

# ఫసల్ బీమా యోజన క్రాప్ ఇన్సూరెన్స్ పైన అవగాహన కార్యక్రమం



అక్షర విజేత గుడిబండ
గుడిబండ మండల పరిధిలోని జమ్మలబండ, బూదిపల్లి గ్రామంలో,కొంకల్లు రైతు సేవ కేంద్రాలలో మండల వ్యవసాయ అధికారి వీర నరేష్, సిబ్బంది తో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు రాగి సాగు విస్తీర్ణం పెంపుపై అవగాహన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన క్రాప్ ఇన్సూరెన్స్ పైన అవగాహన కార్యక్రమం భాగంగా బూదిపల్లి గ్రామంలో రామకృష్ణప్ప రైతు పొలంలో వేరుసెనగ మొక్కజొన్న,రాగి సాగులో పాటించాల్సిన మెళకువలపై రైతులకు వ్యవసాయం మరియు అనుబంధ శాఖలో జరుగుతున్న సంక్షేమ పథకాలను గురించి రైతులకు వివరించారు వేరుశనగ మొక్కజొన్న పంటలను సందర్శించరు అదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పంట ఇన్సూరెన్స్ లో భాగంగా కంది మొక్కజొన్న రాగులు పంటలకు ఇన్సూరెన్స్ ప్రీమియంను కట్టుకోవడానికి జూలై 31వ తేదీ వరకు గడవు ఉందని అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వీర నరేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ లు మంజుల, శారద, రైతు సేవ కేంద్రం అధికారులు హిమబిందు, కవితమ్మ, ప్రకాష్ లు, హనుమంతరాయప్ప, బాలకృష్ణ,ప్రకృతి వ్యవసాయం సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు

# వరినారు మడుల్లో కలుపు మొక్కలు లేకుండా జాగ్రత్త వహించాలి

## ఎలమంచిలి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు జాహ్నవి,



అక్షర విజేత ఎస్.రాయవరం/నక్కపల్లి :
రైతులు ప్రధానంగా వరి నారు మడుల్లో కలుపు మొక్కలు లేకుండా జాగ్రత్త వహించాలని ఎలమంచిలి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు జాహ్నవిసూచించారు.పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి తోట సౌజన్య ఆధ్వర్యంలో బుధవారం ఆమె మండలంలోని పెట్టుగోళ్లపల్లి గ్రామంలో గల వరి నారుమడుల సేద్యం,పోషణ పద్ధతులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ సహాయ సంచాలకులు జాహ్నవి అక్కడి వరినారు మడుల సేద్యం,సస్య రక్షణ,పోషణ విధి విధానాల గురించి రైతులకు అవగాహన కలిగించారు.ప్రధానంగా వరినారు మడుల విషయమైజింక్ ధాతు లోప నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇందులో భాగంగా పంటల యాజమాన్య పద్ధతులు,తృణధాన్యాలు సహావరి నారుమళ్ళ పెంపకం,వ్యవసాయ పంటల ఉత్తమ దిగుబడుల సాధన తదితర కీలక అంశాలపై వ్యవసాయ సహాయ సంచాలకులు జాహ్నవి సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సౌజన్య,జిల్లా వనరుల కేంద్రం ఏవో విజేత, కొక్కిరా పల్లి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త శిరీష , గ్రామ పెద్ద,రైతు ప్రతినిధి అల్లు నరసింహ మూర్తి, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది,వ్యవసాయ సహాయకులు సుగంధి,రైతులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ అభిమానం చాటుకున్న మండలనేని చరణ్ తేజ

## -: "హరిహర వీరమల్లు" చిత్ర ప్రదర్శనకు ఉచిత టిక్కెట్ల పంపిణీ

అక్షర విజేత చిలకలూరిపేట

జనసేన పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన తాజా చిత్రం "హరిహర వీరమల్లు" రేపు విడుదలవుతున్న సందర్భంగా, చిలకలూరిపేట నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ అభిమానం వెల్లివిరిసింది. మండలనేని జనసేన యువ నాయకులు చరణ్ తేజ తన అభిమానాన్ని వినూత్న రీతిలో చాటుకున్నారు. తమ అభిమాన నాయకుడి సినిమా విడుదల సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా సినిమా చూడాలనే తపనతో ఉన్న వందలాది మంది అభిమానుల కోసం ఆయన లక్షల విలువైన టిక్కెట్లను ఉచితంగా పంపిణీ చేశారు.

**అభిమానుల ఆనందం కోసం చరణ్ తేజ ఉదారత**

చిలకలూరిపేట నియోజకవర్గంలో సుమారు వందల మంది పవన్ కళ్యాణ్ అభిమానులకు ఉచితంగా టిక్కెట్లు పంపిణీ చేయడంతో, వారంతా చరణ్ తేజ ఉదార స్వభావాన్ని ప్రశంసించారు. ఆయన చేసిన ఈ పని పట్ల అభిమానులు అమితానందం వ్యక్తం చేశారు. తనకున్న దానిలోంచి అభిమానుల కోసం ఖర్చు చేయడం పట్ల
చరణ్ తేజ పట్ల ప్రజల్లో మంచి అభిప్రాయం ఏర్పడింది.

**చిన్ననాటి నుంచీ పవన్ కళ్యాణ్ ఆదర్శం**

మండలనేని చరణ్ తేజ చిన్ననాటి నుంచీ పవన్ కళ్యాణ్‌కు వీరాభిమాని అని, ఆయన సినిమా విడుదలైనప్పుడల్లా ఇదే విధంగా టిక్కెట్లు ఉచితంగా పంపిణీ చేస్తూ వచ్చారని పలువురు పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ప్రజలకు ఆపద వచ్చినప్పుడు "నేనున్నానంటూ" ఆర్థిక భరోసా కల్పిస్తుంటారని, అదే ఆదర్శంగా తీసుకొని చరణ్ తేజ కూడా పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తున్నాం

**పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు కృషి**

పవన్ కళ్యాణ్ కేవలం ఒక నటుడిగానే కాకుండా, జనసేన పార్టీ అధినేతగా, ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా ప్రజాసేవలో నిమగ్నమై ఉన్నారు.






ఆయన ఆశయాలను, సిద్ధాంతాలను ఆచరిస్తూ, జనసేన పార్టీని బలోపేతం చేయడానికి చరణ్ తేజ వంటి యువ నాయకులు కృషి చేస్తున్నారని పలువురు అభినందించారు.

# యార్డు చైర్మన్‌గా షేక్ కరీముల్లాకు సత్కారం: షేక్ గౌస్

అక్షర విజేత చిలకలూరిపేట



నూతనంగా యార్డు చైర్మన్‌గా ఎన్నికైన షేక్ కరీముల్లాను రాష్ట్రీయ జన క్రాంతి పార్టీ ఘనంగా సత్కరించింది. తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో రాష్ట్రీయ జన క్రాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ గౌస్ దుశ్యాలవ తో షేక్ కరీముల్లాను సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా షేక్ గౌస్ మాట్లాడుతూ, షేక్ కరీముల్లాకు ఇలాంటి మరెన్నో గొప్ప పదవులు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ జన క్రాంతి పార్టీ ఇన్‌చార్జి ఆలీ, టౌన్ ప్రెసిడెంట్ మౌలాలి, మస్తాన్వలి, సుభాని, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# సేద్యానికి సాంకేతికత తోడైతే రాష్ట్ర వ్యవసాయరంగం ప్రపంచానికే మార్గదర్శిగా నిలుస్తుంది. : ప్రత్తిపాటి

- అన్నిరంగాల్లో విప్లవాత్మక మార్పులు సృష్టిస్తున్న టెక్నాలజీ వినియోగాన్ని వ్యవసాయానికి జోడించాలన్న ముఖ్యమంత్రి ఆలోచనని స్వాగతిస్తున్నాను. : ప్రత్తిపాటి.
- తక్కువ ఖర్చుతో అధిక దిగుడి.. విత్తనం నుంచి విక్రయం వరకు సరైన విధానాలు అమలైతేనే అన్నదాతల లోగిళ్లు కళకళలాడతాయి : ప్రత్తిపాటి
- అర్హుడైన ప్రతి రైతుకు అన్నదాతా సుఖీభవ సాయం అందాలన్న ముఖ్యమంత్రి నిర్ణయాన్ని రాష్ట్ర రైతాంగం హర్షిస్తోంది.



అక్షర విజేత చిలకలూరిపేట

" గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన రాష్ట్ర వ్యవసాయరంగానికి ఏడాదిలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు కొత్త జవసత్వాలు అందించారు. గత పాలకుల్లా మోసపు వాగ్దానాలతో రైతుల్ని వంచించకుండా కష్టకాలంలో వారికి అండగా నిలిచారు...నిలుస్తున్నారు. ఆరుగాలం శ్రమించిన అన్నదాతలు నష్టపోకూడదనే మిర్చికి గిట్టుబాటు ధర కల్పించి. సకాలంలో కొనుగోళ్లు జరిగేలా చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో పొగాకు కొనుగోళ్లు ప్రారంభించారు. ధరపతనమై దిగాలుపడిన మామిడి రైతులకు ఆపన్న హస్తం అందించి ఆదుకున్నారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా కేంద్రం : రాష్ట్రం చెరిసగం భారం భరించేలా టన్ను తోతాపురి రూ.11490కి కొనుగోలుచేసేలా కేంద్రాన్ని ఒప్పించారు. జ్యూస్ ఫ్యాక్టరీలు, వ్యాపారులతో నిత్యం కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకున్నారు.

పంటల వివరాలపై శాటిలైట్ సర్వే.. ఏఐ పరిజ్ఞానం వినియోగించాలన్న ముఖ్యమంత్రి ఆలోచనతో రాష్ట్ర వ్యవసాయరంగం వేగంగా వృద్ధి చెందుతుంది.

ఇప్పుడు రాష్ట్ర వ్యవసాయరంగంలో సాంకేతికతను జొప్పించడం ద్వారా తక్కువ శ్రమ..ఖర్చుతో అధిక లాభాలు సాధించేలా రైతులకు మేలుజరిగేలా ముఖ్యమంత్రి కొత్త ఆలోచనలు చేయడం నిజంగా రాష్ట్ర రైతాంగం సంతోషించాల్సిన అంశం. మంగళవారం ముఖ్యమంత్రి వ్యవసాయశాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పలు నూతన సంస్కరణల అమలు దిశగా కార్యాచరణ అమలుచేయాలని అధికారుల్ని ఆదేశించడం అభినందనీయం. పంటల వివరాలపై సమగ్ర శాటిలైట్ సర్వే చేపట్టాలని, సాంకేతిక పరిజ్ఞానంతో సాగును కొత్తపుంతలు తొక్కించాలన్న చంద్రబాబు ఆలోచనలు అమలైతే రాష్ట్ర వ్యవసాయరంగం వినూత్నమార్పులతో వేగంగా వృద్ధి చెందుతుంది. డ్రోన్ వినియోగం.. ఏ.ఐ పరిజ్ఞానంతో పాటు.. శాటిలైట్ సర్వేతో గొప్ప ఫలితాలు సాధించవచ్చు. సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు తగిన అవగాహన...శిక్షణ కల్పిస్తే సేద్యంలో గొప్ప ఫలితాలు సాధించవచ్చు.

అర్హుడైన ప్రతి రైతుకు అన్నదాతా సుఖీభవ సాయం అందాలన్న చంద్రబాబు నిర్ణయాన్ని రైతాంగం హర్షిస్తోంది

రాష్ట్రంలోని ప్రతి రైతుకు అన్నదాతా సుఖీభవ ద్వారా లబ్ధి కలగాలన్న ముఖ్యమంత్రి ఆలోచనని రాష్ట్ర రైతాంగం హర్షిస్తుంది. పథకానికి అర్హులుగా ఇప్పటికే 47లక్షల పైచిలుకు రైతాంగాన్ని గుర్తించినట్టు అధికారులు చెప్పగా.. ఈ కేవైసీ.. ఈ %-% పంట ద్వారా అర్హులైన రైతుల్ని గుర్తించి, పథకం ప్రయోజనాలు అందించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు రైతులకు మేలు చేస్తాయి. విత్తనాలు...ఎరువుల కొరత లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించడంతో పాటు.. రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన దిశగా, భూసర్వేలోని సమస్యల పరిష్కారానికి నిర్దిష్టమైన కార్యాచరణ అమలుచేయాలన్న ముఖ్యమంత్రి ఆదేశాలతో రైతులు ఎదుర్కొంటున్న సర్వే సమస్యలు వేగంగా పరిష్కారమవుతాయి." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

# అక్కడ జగన్ మోసాలు - ఇక్కడ రజినీ వేషాలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు

## -సవాల్ స్వీకరించే దమ్ము లేదా



అక్షర విజేత చిలకలూరిపేట

బాబు షూరిటీ – మోసం గారంటీ అనే పేరు మీద పేటలో ఒక సభను ఏర్పాటు చేసి, ప్రజల తిరస్కరణకు గురైన నాయకులందరినీ పోగేసి బాబు గారి పాలన మీద, పుల్లారావు గారి అభివృద్ధి కార్యక్రమాల మీద అసత్య ప్రచారాలు చేసుకుంటూ ప్రజలను మరోమారు మోసం చేద్దాం అంటే, వైసీపీ నేతలను విశ్వసించే స్థితిలో ప్రజలు లేరని తెలుగుదేశం పార్టీ నేతలు పత్రికా సమావేశంలో తెలిపారు. ఈ ఏడాది కాలంలో బాబు షూరిటీ సరిగా అమలు చేయలేదని మీరు చేసిన ఆరోపణలకు సమాధానంగా ఇటీవల పత్రికా ముఖంగా టీడీపీ నేతలు మిమ్మల్ని బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసరడం జరిగింది. పస లేని ఆరోపణలు చేసిన మీకు, సదరు సవాల్ ను స్వీకరించే దమ్ము లేదు అని పార్టీ నేతలు తెలిపారు. ఇప్పటికైనా నిజాయితీగా ప్రజల కోసం పని చేయాలని, ఒక్కొక్క హామీని నిలబెట్టుకునే దిశగా పని చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి మీరు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టడానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉంటారని నేతలు తెలిపారు. ఇప్పటికైనా ఇటీవల మీరు చేసిన అసత్య ఆరోపణలు అన్నీ అవాస్తవాలని ప్రజలకు తెలియజేయాలని, లేదా మీరే ఒక వేదిక, తేదీ, సమయం నిర్ణయిస్తే, ఈ ఏడాది పాటు కూటమి ప్రభుత్వం అమలుపరచిన హామీలపై చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలుగుదేశం పార్టీ నేతలు ప్రకటించారు. తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని చేస్తున్న జగన్ మోసాలు – పేటలో వేస్తున్న రజినీ వేషాలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలుగుదేశం పార్టీ నేతలు తెలియజేశారు. ఒక్కొక్క హామీ అమలుకు అంకితభావంతో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పట్ల, నియోజకవర్గ అభివృద్ధి పట్ల నిరంతరం పాటు పడే మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పై ప్రజలకు అచంచలమైన విశ్వాసం ఉందని, అలాంటి వ్యక్తులపై నిందారోపణలు చేస్తే ఆకాశం మీద ఉమ్మిన చందాన ఉంటుందని పార్టీ నేతలు తెలిపారు. బాబు షూరిటీ – మోసం గారంటీ పేరుతో గ్రామాల్లో మీరు అసత్య ప్రచారాలు చేస్తే, జగన్ మోసాలు– రజినీ వేషాలు పేరిట మేము కూడా కార్యక్రమం చేపట్టి మిమ్మల్ని అడ్డుకుంటామని పార్టీ నేతలు హెచ్చరించారు. పత్రికా సమావేశంలో నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్ ఖాన్,జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, మద్దుమాల రవి, ముల్లా కరిముల్లా, మురకొండ మల్లిబాబు, పిల్లి కోటి తదితరులు పాల్గొనడం జరిగింది.

# మంత్రాలయం ఎంఈఓ 1 అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలి

## -సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు వినతి పత్రం అందించిన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ

## - ప్రైవేటు విద్యా సంస్థలకు కొమ్ముకాస్తున్న ఎంఈఓ -ప్రభుత్వ ఆదేశాలు పట్టించుకోని ఎంఈఓ

అక్షర విజేత మంత్రాలయం

ఆదోనిలోనే సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజకు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రాలయం ఎంఈఓ గా మరియు కోసిగి ఎంఈఓ గా పని చేస్తున్న మొయినుద్దీన్ ప్రైవేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతూ ఆర్టీఈ 25% ఉచిత సీట్లు వేద విద్యార్థులకు కేటాయించాలని ప్రభుత్వం చెబుతున్న ఏ ప్రైవేట్ పాఠశాల అమలు చేయక పోయినప్పటికీ వాటిని పట్టించుకోకుండా అరకొర సీట్లు కేటాయించిన వాటికి కూడా డబ్బులు వసూలు చేస్తూ పేద తల్లిదండ్రులను వేధిస్తున్న పాఠశాలలపై కన్నెత్తి చూడకుండా ముడుపులు తీసుకొని మమా అనిపించిన ఎంఈవో పై విచారణ చేసి అలాగే మధ్యాహ్న భోజన పథకంలో అవినీతికి పాల్పడుతున్న ఎగ్స్ కాంట్రాక్టర్ గాని అలాగే చిక్కిలా కాంట్రాక్టర్ తో మరియు వంట ఏజెన్సీ తో కుమ్మక్కై చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని గతంలో టీచర్ ట్రైనింగ్ సంబంధించిన టెరోల్ డబ్బులు స్వాహా చేసిన ఆయనపై ఎంక్వయిరీ జరిగిన ఇంతవరకు పై అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఏంటని వారు ప్రశ్నించారు. సక్రమంగా విధులకు హాజరు కాకుండా రెండో మండలాల పేరు చెప్పి వృధాగా ప్రభుత్వ ధనం జీతం గా పొందుతున్నాడని అలాగే కొంతమంది




ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పేరుతో డబ్బులు తీసుకొని తమ కార్యాలయంలోనే ఉండాలని వేసిన ఇంతవరకు ఎందుకు చర్యలో తీసుకోలేదని వారు ప్రశ్నించారు ఇకనైనా అధికారులు స్పందించి అవినీతి ఎంఈఓ 1 విచారించే తక్షణమే సస్పెండ్ చేయాలని వారు కోరారు

# బిజెపి జిల్లా కమిటీలో నక్కపల్లి నేతలకు చోటు

-జిల్లా కార్యదర్శిగా దాడిశెట్టి ఈశ్వరరావు జిల్లా కార్యవర్గ సభ్యులుగా కోసూరి శ్రీనివాసరావు ల నియామకం

-కొత్త నేతలను సత్కరించిన బిజెపి సీనియర్ నాయకులు

-ఫోలినాటి నానాజీ, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవిరాజు

అక్షర విజేత నక్కపల్లి :అనకాపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ తాజాగా ఏర్పాటుచేసిన అనకాపల్లి జిల్లా కార్యవర్గంలో పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని నక్కపల్లి మండల నేతలకు పెద్ద పీట వేశారు. ఇందులోజిల్లా కార్యదర్శి గా దాడిశెట్టి ఈశ్వరావు, జిల్లా కార్యవర్గ సభ్యులుగా కోసూరి శ్రీనివాసరావులను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఫోలినాటి నానాజీ ఆధ్వర్యంలో ఇక్కడి మండల పార్టీ కార్యాలయం వద్ద బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పలువురు కొత్తగా నియమితులైన నాయకులకు



పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కొత్త నేతలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవిరాజు, కొల్నాటి శివ తదితర నాయకులు నూతనంగా ఎంపికైన జిల్లా కార్యదర్శి ఈశ్వరరావు,జిల్లాకార్యవర్గ సభ్యులు కోసూరి శ్రీనివాసరావులను శాలువాతో ఘనంగా సత్కరించారు. జిల్లా పార్టీ కార్యవర్గానికి ఎంపికైన నేతలు మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, జిల్లా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరావు, ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్ గారపాటి సీతారామాంజనేయ చౌదరి తదితర నేతలకు లకు ధన్యవాదాలు తెలియజేశారు.



# శ్రీ మఠంలో కన్నడ సిని నటుడు ధర్మ కీర్తి రాజు

అక్షర విజేత మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం కర్ణాటక సినీ నటుడు ధర్మ కీర్తి రాజ్ విచ్చేశారు. స్థానిక జిపిజి రెసిడెన్సి ( గురుపాదుక గ్రాండ్ రెసిడెన్సి) ప్రైవేట్ అతిథి గృహం యందు బస చేశారు. వీరు దర్శనార్థం మంగళవారం ఉదయం శ్రీ మఠం క్యారీడర్కు చేరుకోగానే అధికారులు సాంప్రదాయ బద్ధంగా ఘన స్వాగతం పలికారు. వీరు ముందుగా గ్రామ దేవత మంచాలను దర్శించుకుని కుంకుమార్చన, విశేష మహా మంగళహారతులు చేపట్టారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థ స్వామీజి వీరికి మేమెంటో, శేష వస్త్రం, పుష్ప, ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిని నటుడి మిత్రుడు శ్రీకాంత్ శర్మ,సహాయ పీఆర్వో హెూన్నళ్ళి వ్యాసరాచార్, కురిడి జయతీర్థ స్వామి, ద్వారపాలకులు ప్రకాష్, అనంత స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ హెచ్ జిల ఆర్థిక అభివృద్ధి కోసం రూ 30,635 కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక - రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్.











అక్షర విజేత మంగళగిరి :
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 7.69 లక్షల స్వయం సహాయక సంఘాల ఆర్థిక అభివృద్ధి కోసం రూ.ఎ 30,635 కోట్ల వార్షిక రుణ ప్రణాళికతో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ముందుకు సాగుతుందని, దేశంలోనే ప్రతిష్టాత్మకంగా స్వయం సహాయక సంఘాలను అభివృద్ధి కోసం వెలుగు 2.0 ద్వారా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదలకు నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాలు శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్లు మరియు క్షేత్రస్థాయి సిబ్బందితో రెండు రోజుల సమీక్ష మరియు ప్రణాళిక ముగింపు సమావేశంలో మంత్రి పాల్గొని రానున్న ఏడాదిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు తీసుకోవలసిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి అవసరమైన ఆర్థిక సహాయం అందించేందుకు జాతీయ గ్రామీణ జీవనోపాదుల మిషన్ ప్రత్యేకంగా మహిళ ఆధ్వర్యంలో సంస్థల ఏర్పాటు కోసం దృష్టి పెట్టిందని, 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో 2.5 లక్షల మంది మహిళలకు ప్రత్యేకంగా బ్యాంకుల నుంచి వ్యక్తిగత రుణసౌకర్యాలు కల్పించి వస్తు తయారీ, సేవా రంగాలలో వ్యాపార సంస్థలను ఏర్పాటు చేసే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు వెలుగు 2.0 ద్వారా సమర్థవంతంగా ముందుకు సాగేందుకు సరైన ఆలోచనతో ముందుకు వచ్చేలా ప్రోత్సహించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న పీడీలు, డిపిఎంలు మరియు ఏపిఎంలు పనిచేసే జిల్లాల్లో వ్యవసాయ కార్యకలాపాలు విశ్లేషించి రైతులకు అధిక ఆదాయం ఇవ్వగల ప్రణాళికలకు రూపకల్పన చేయాలని ఆయన సూచించారు. ఈ ఏడాదిలో 350 రైతు ఉత్పత్తి గ్రూపులకు రూ.ఎ 98.1 కోట్లు మంజూరయ్యాయని అని, ఆ నిధులను పారదర్శకంగా సమర్థవంతంగా వినియోగించి స్పష్టమైన ఫలితాలు సాధించాలని సూచించారు. నిధుల వినియోగంపై సామాజిక ఆడిట్ నిర్వహించేందుకు ఉన్న అన్ని అవకాశాలు పరిశీలించి తగిన విధంగా చర్యలు తీసుకోవాలని సీఈవో ను ఆదేశించారు. నెక్ ద్వారా యాభై వేల విలువచేసే ఎగ్ కార్ట్ లను గుంటూరు జిల్లాలో లబ్దిదారులకు అందించారు. ఈ సంవత్సరంలో వెయ్యి ఎగ్ కార్ట్ లను ఇచ్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని మంత్రి శ్రీనివాస్ చెప్పారు. క్షేత్ర స్థాయిలో మహిళా మార్టులను ఏర్పాటును ప్రోత్సహించి సమర్థవంతంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకున్న చిత్తూరు, తిరుపతి, సత్యసాయి జిల్లాల పీడీలు శ్రీదేవి, శోభన్ బాబు, నరసయ్యలకు, అత్యుత్తమ ఫోటో ప్రదర్శనను ఏర్పాటుచేసిన అనకాపల్లి పార్వతీపురం మన్యం జిల్లాల పీడీలు సచీదేవి, సుధారాణిలను మెమొంటోలతో మంత్రి సత్కరించారు.

ఈ సమావేశంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సీఈవో వాకాటి కరుణ, అడిషనల్ సీఈవో శ్రీరాములు నాయుడు, వ్యవసాయ శాఖ ప్రభుత్వ సలదారు టి విజయకుమార్, సెర్ప్ డైరెక్టర్లు, వివిధ జిల్లాల పీడీలు డీపీఎంలు ఏపీఎంలు పాల్గొన్నారు.





## కోటనందూరు మరియు కాకరపల్లి రెవిన్యూ గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం....

### -వ్యవసాయ శాఖ ఏవో చంద్రశేఖర్.



అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు మరియు కాకరాపల్లి రెవిన్యూ గ్రామలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే.జే.చంద్రశేఖర్ మాట్లాడుతూ వరి నారుమడి సాగు వివరాలు మరియు వరి విత్తనశుద్ధి గురించి వివరించడం జరిగింది వరి విత్తనాలకు సుడోమోనాస్ పౌడర్ తో విత్తనశుద్ధి చెయ్యడం ద్వారా వరిలో వచ్చే తెగుళ్లను అరికట్టవచ్చునని చెప్పారు . మెరక భూములలో రాగులు మినుములు కందులు సాగు చెయ్యమని చెప్పారు. తొలకరి మినికిట్ మినుములు, వరి పంట గట్లపై సాగు చెయ్యటానికి కందులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయి అని వారికి చెప్పడం జరిగింది. అలాగే వరి పంట సాగు చేసే ప్రతి రైతు పంటల బీమా చేయించుకోవాలని చెప్పారు ఎకరానికి 769/- రూ కట్టి పంటల బీమా మీ సేవ నందు చేయించి కోవాలని చెప్పారు .క్రాప్ లోన్ తీసుకొనే రైతులకు బ్యాంకు వాళ్ళే భీమా చేస్తారు అని చెప్పారు. కౌలుకి సాగు చేస్తున్న కౌలు రైతులందరూ ఆర్ ఎస్ కె నందు నమోదు చేయించుకుని సి సి ఆర్ సి కార్డు తీసుకోవలసిందిగా చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో వరి పొలం గట్ల మీద వెయ్యుటకు కందులు విత్తనాలు రైతులకు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు జగ్గ అప్పారావు , సురేష్ , వి ఏ ఏ శివకుమారి, కృష్ణ మరియు గ్రామ నాయకులు వెలగ కృష్ణారావు మరియు రైతులు పాల్గొన్నారు

## కోటనందూరు సెంటర్లో తనిఖీలు.....

### రోడ్డుపై రహదారి ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న యజమాన్యానికి హెచ్చరిక జారీ......-కోటనందూరు ఎస్సై రామకృష్ణ.







అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కాకినాడ జిల్లా పోలీస్ అధికారి జి. బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు పర్యవేక్షణలో, తుని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవరావు మార్గదర్శకత్వంలో కోటనందూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ టి. రామకృష్ణ నేతృత్వంలో 23.07.2025 న కోటనందూరు గ్రామ సెంటర్లో త ని ఖీ లు బుధవారంనిర్వహించబడినవి.ఈ సందర్భంగా కోటనందూరు శెట్టి రామకృష్ణ రోడ్డుపై ప్రభుత్వ రహదారి ప్రదేశాన్ని ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణాల యజమానులకు హెచ్చరికలు జారీ చేయబడినవి. రోడ్డుపై పెట్టిన నీటి పైపులు, డ్రములు, సైన్ బోర్డులు తదితర వస్తువులను తొలగించాలనీ, లేకపోతే మున్ముందు కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేయబడినది.ప్రజలు, వ్యాపారులు రహదారులపై అక్రమంగా మానియుల పెట్టకూడదని, ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగించే విధంగా వ్యవహరించిన వారు పై చర్యలు ఎదుర్కోవలసి వస్తుందని కోటనందూరు పోలీసులు తెలియజేశారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికలకు కసరత్తు మొదలుపెట్టిన ఎన్నికల సంఘం

జగదీప్ ధన్కడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి కోసం త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. ఈ కసరత్తు పూర్తవగానే ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడించనుంది. ఇప్పటికే ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఎలక్టోరల్ కాలేజీని సిద్ధం చేయడంలో, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించడంలో ఎన్నికల సంఘం బిజీ అయిపోయింది. ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి పదవి ఖాళీకాగానే రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహిస్తుంది. ఆ మేరకు ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఈసీ కసరత్తు చేస్తోంది.అనారోగ్య కారణాలతో తాను ఉపరాష్ట్రపతి పదవి నుంచి తప్పుకుంటున్నానని పేర్కొంటూ జగదీప్ ధన్కడ్ సోమవారం రాత్రి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తన రాజీనామా పంపారు. రాష్ట్రపతి నిన్న ఆయన రాజీనామాకు ఆమోదం తెలిపారు. అనంతరం కేంద్ర హోంశాఖకు పంపారు. కేంద్ర హోంశాఖ ఉపరాష్ట్రపతి రాజీనామాను ఆమోదించిన విషయాన్ని పార్లమెంట్ ఉభయసభలకు సభాధ్యక్షుల ద్వారా తెలియజేసింది

## మా దేశంలో పర్యటించండి...

రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సదస్సులో యుఏఈ ఆర్థిక మంత్రి అబ్దుల్ బిన్ తక్ ఆల్ మరితో మంత్రి లోకేశ్ సమావేశమై, రెన్యూవబుల్ ఎనర్జీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డిజిటల్ గవర్నెన్స్, ఎఐ ఫస్ట్ యూనివర్సిటీ, జీనోమ్ సీక్వెన్సింగ్, క్వాంటమ్ వ్యాలీ, లాజిస్టిక్స్ రంగాల్లో పెట్టుబడులపై చర్చించారు. ఈ రంగాల్లో సహకారం అందించాలని యుఏఈని కోరగా, అబ్దుల్ బిన్ సానుకూలంగా స్పందిస్తూ లోకేశ్ ను యుఏఈ పర్యటనకు ఆహ్వానించారు.ఈ సదస్సులో లోకేశ్ క్వాంటమ్ కంప్యూటింగ్ అంశంపైనా మాట్లాడారు. దక్షిణాసియాలోనే మొట్టమొదటి 152 బిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను రాష్ట్ర రాజధాని అమరావతిలో జనవరి 2026లో ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ క్వాంటమ్ కంప్యూటర్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సమూలంగా మార్చబోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖపట్నంను డేటా సిటీగా అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నామని, అంతర్జాతీయ సంస్థలు విశాఖలో డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నాయని వెల్లడించారు.విద్యారంగంలో సమూల మార్పులపై దృష్టి సారిస్తున్నామని, ఎఐ మరియు క్వాంటమ్ కంప్యూటింగ్‌ను కరిక్యులంలో చేర్చి, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యలో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నట్లు లోకేష్ తెలిపారు. రోజువారీ పరిపాలనలో ఎఐని వినియోగించి, ప్రజలకు సులభతరమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 'మనమిత్ర' పేరుతో వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రవేశపెట్టి, 600 రకాల పౌర సేవలను వేగవంతంగా అందిస్తున్నామని, ఇందుకోసం వివిధ శాఖలను అనుసంధానిస్తూ భారీ డేటా లేక్‌ను సిద్ధం చేసినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో జి42 ఇండియా సీఈఓ మను జైన్, ప్రైమస్ పార్టనర్స్ వైస్ ప్రెసిడెంట్ రక్ష శ్రద్ధ వ్యాఖ్యాతగా పాల్గొన్నారు. ఎఐ, డేటా సెంటర్లు, స్మార్ట్ గవర్నెన్స్ ద్వారా ఆర్థిక వృద్ధిని సాధించే మార్గాలను అన్వేషిస్తామని మంత్రి లోకేష్ పునరుద్ఘాటించారు

## కేంద్రం త్వరగా బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదిస్తే ఎన్నికలు నిర్వహిస్తాం:

తెలంగాణలో సెప్టెంబర్ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అందుకే కేంద్రం త్వరగా బిల్లును ఆమోదించాలని కోరారు.రిజర్వేషన్ల అంశంపై బీజేపీ నాయకత్వం ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లకు అసెంబ్లీలో మద్దతు ఇచ్చి ఇప్పుడు మరోలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రిజర్వేషన్ల నుంచి ముస్లింలను తొలగించాలని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ అంటున్నారని, కానీ బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఒక న్యాయం, తెలంగాణకు మరో న్యాయం ఉంటుందా? అని ప్రశ్నించారు.

ఉత్తరప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్రలలో ముస్లిం రిజర్వేషన్లను తొలగించాకే బీజేపీ నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలని డిమాండ్ చేశారు. కులగణన సర్వేలో వ్యక్తుల వ్యక్తిగత అభిప్రాయాలను పేర్కొనలేదని అన్నారు. తమకు ఏ కులం లేదని 3.99 శాతం మంది చెప్పారని ముఖ్యమంత్రి అన్నారు. కులగణన సర్వే డేటాను ఆయా పార్టీల ముందు, అసెంబ్లీలో పెడతామని అన్నారు. తాము కల్పించే రిజర్వేషన్లలో మత ప్రస్తావన లేదని స్పష్టం చేశారు.

పది శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 50 శాతం నిబంధన దాటిపోయిందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు అడ్డురాని నిబంధనలు బీసీ రిజర్వేషన్లకు అడ్డు వస్తున్నాయా? అని ధ్వజమెత్తారు. కేంద్ర పదవుల్లోనూ బీసీలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. గతంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీని తొలగించారని, ఇప్పటికే దత్తాత్రేయను గవర్నర్ పదవి నుంచి తొలగించారని ఆయన అన్నారు. దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు.